# తెగిన తీగలు




**కె.వి.నాగేశ్వరరావు**

**ఆరోజు...**

**మొదటి రాత్రి...**

**తెల్లని పట్టుచీరలో తలనిండా మల్లె పూలు తురుముకుని, తీయని తలపులతో శ్వేత గులాబిలా శోభనం గదిలోకి అడుగుపెట్టింది లత.**

**తలవంచుకుని సిగ్గు పడుతున్న లత బుగ్గ మీద చిటికేస్తూ ఆమె భుజాలపై చేతులు వేసి మెల్లగా ఫోంబెడ్ వైపు నడిపించాడు మధు.**

గాఢంగా ఆమెను కౌగిలించుకుని ముద్దు పెట్టుకుంటూ చెప్పాడు "లతా! ఐ లవ్ యూ..."

"ఐటూ..' అంటూ పెదవుల నిండా నవ్వు తొణకిసలాడుతుంటే భర్తను లతలా అల్లుకుపోయింది లత.

మరు నిముషం ఆ తెల్లటి పక్కపై మల్లెపూలు నలిగిపోయాయి.

* * *

ఆనందంగా రోజులు గడుస్తున్నాయి.

పెళ్ళయిన తొమ్మిది రోజులకే భర్త వెంట కాపురానికెళ్ళింది లత.

దగ్గరుండి టౌన్‌లో కొత్తకాపురానికి కావలసిన హంగులన్నీ సమకూర్చారు లత తల్లిదండ్రులు.

తర్వాతే ప్రారంభమైనాయి లతకు కష్టాలు.

* * *

ఓ రోజు సాయంత్రం పనులన్నీ ముగించుకుని స్నానం చేసి దొడ్లోని మల్లెపూలు మాలగా కట్టి తలలో అలంకరించుకుంది లత భర్త రాకకై ఎదురు చూస్తూ.

ప్రొద్దు పోయినా మధు ఇంటికి రాలేదు.

వాకిటి తలుపులు మూసి, ఈజీ చైర్‌లో కూర్చుంది పత్రిక తిరగేస్తూ.

ఎంతసేపటికీ మధు ఇంటికి రాకపోయేసరికి అలా మగతగా నిద్రలోకి జారుకుంది లత.

రాత్రి పన్నెండు గంటల సమయంలో తాగిన మైకంలో ఇంటికొచ్చి కాలింగ్ బెల్ నొక్కాడు మధు.

కాలింగ్ బెల్ శబ్దానికి లత ఉలిక్కిపడి లేచి, కంగారుగా తలుపు తీసింది.

ఎదురుగా మధు. బ్రాందీ వాసన గుప్పుమంది.

"పిలచిన వెంటనే తలుపు తీయడానికి ఇంత ఆలస్యం దేనికి? వేశ్యలాగా సింగారించుకుని లోపల ఏం చేస్తున్నావే?" అంటూ లత చెంప ఛెళ్‌మనిపించాడు మధు.

అవాక్కయిపోందామె భర్త ప్రవర్తనకు.

తూలి పడబోయి, గోడ ఆసరాతో నిలబడింది.

కాస్త తమాయించుకుని "మీకోసం ఎదురు చూసి చూసి ఇప్పుడే నిద్ర పట్టిందండీ! కాలింగ్ బెల్ శబ్దానికి వెంటనే లేచి వచ్చి తలుపు తీశానండీ! రండి భోం చేద్దాం! పొద్దు పోయింది" అంటూ తూలిపడబోతున్న మధును జాగ్రత్తగా లోపలికి తీసుకెళ్ళి బెడ్‌పై కూర్చోబెట్టి బూట్లు విప్పసాగింది లత.

"మోహిని ఇంట్లో పార్టీ ఉంటే వెళ్ళాను. అక్కడే అయింది నా భోజనం. ఇప్పుడు నాకేం వద్దు" అన్నాడు విసుగ్గా మధు.

"సడన్‌గా ఎందుకిలా మారిపోయారండీ మీరు! ఎన్నడూ లేనిది మీరిలా ప్రవర్తించడం బాధగా ఉందండీ నాకు! నా తప్పేమయినా ఉంటే చెప్పండి, దిద్దుకుంటాను. అంతేగానీ, నన్నిలా బాధించవద్దండీ! నేను సహించలేను" అంది గుడ్ల నీరు కుక్కుకుంటూ!

"ఛీ! ఛీ! ఏడుపుగొట్టు మొహమా! నేను మారిందేమిటీ! నాకీ అలవాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఈనాడు నీ కోసం వాటిని వదులుకోమని నన్ను శాసిస్తున్నావా? అవసరమైనప్పుడు వంట చేసి పెట్టడానికి నా అవసరాలు తీర్చడానికేనే డబ్బున్న నిన్ను కట్టుకున్నది. నాకు రేపు అర్జెంటుగా పదివేలు కావాలి. రేపు నీవెళ్ళి మీ నాన్ననడిగి డబ్బు పట్రా!" అన్నాడు కళ్ళెర్రజేస్తూ.

"పెళ్ళయిన ఆడపిల్ల ఏదడిగినా భర్తనే అడుగుతుందండీ! తల్లిదండ్రుల దగ్గరకెళ్ళదు. పుట్టింటికెళ్ళి అడగడం పరువు కాదండీ! అదీగాక మనకేం లోటు లేకుండా మా నాన్నగారు జరుపుతున్నారు గదా!" అంది లత మెల్లిగా భర్తకు కాస్త భయపడుతూనే.

"నాకే నీతులు చెప్తావటే! ఎంత పొగరే నీకు?" అంటూ లతపై చెయ్యి చేసుకుని, బెడ్‌పై వాలిపోయాడు మధు.

భర్త ప్రవర్తన అర్థం కాలేదామెకు.

అలాగే పడుకుంది భోంచేయకుండా మౌనంగా రోధిస్తూ.

* * *

ఇంటి ముందు ఆటో ఆగిన చప్పుడై వాకిట్లోకి వచ్చింది లత.

అప్పుడే ఆటో దిగి వస్తున్న తల్లిదండ్రులను చూసి సంతోషపడింది.

# మీ ఇంట్లో ఒక్కరికైనా సెల్‌ఫోన్ ఉంది కదా!

సెల్‌ఫోన్ ఈ రోజుల్లో మన జీవితంతో ఎంతో పెనవేసుకొనిపోయింది. చాలామందికి అది లేకపోతే దైనందిన కార్యక్రమాలు ముందుకు పోవు. నిత్యం అలా ఎవరితోనో మాట్లాడుకోవాలి. విద్యార్థులు, వ్యాపారులు, రాజకీయవేత్తలు, కళాకారులు, బంధువులు, మిత్రులు అలా ఎవరితోనో మాట్లాడకుండా ఉంటే క్షణం సాగదు. వాస్తవానికి చెప్పాలంటే సెల్‌ఫోన్ ప్రజాజీవితంలో వ్యాపించిన విస్తరించిన వేగం "విద్యుత్ సమాన వేగం"గా చెప్పుకోవచ్చు. కేవలం 20 సంవత్సరాల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా విస్తరించుకొనిపోయింది.

ఏప్రిల్ 3, 1973 సంవత్సరం మొట్టమొదటిసారిగా సెల్‌ఫోన్ ద్వారా సంభాషణ జరిగింది. న్యూయార్క్ హిల్టన్ హోటల్ బయట మార్టిన్ కూపర్ నిలబడి వున్నాడు. ఆయన ఆనాడు మోటరోలా కంపెనీ జనరల్ మేనేజర్. అమెరికన్ టెలిఫోన్-టెలిగ్రాఫ్ కంపెనీ వారి బెల్ ప్రయోగశాలతో మాట్లాడాడు అక్కడే నిలబడి. అందరూ ఆశ్చర్యపోయారు. నోరు తెరుచుకొని మరీ ఆ దృశ్యం చూశారు. ఫోన్‌లో మాట్లాడుతున్నట్లున్నాడు. తీగలేవీ కనబడడం లేదు మరి. వింత కదా! పైగా ఆ ఫోన్ ఇటుకంత ఉంది. బరువు కేజీకి పైమాటే!

అది మొదటి వైర్‌లెస్ ఫోన్. హస్తాలంకరణ ఫోన్. అయితే 1983లో కాని సెల్‌ఫోన్ సాధారణ ప్రజానీకంలోకి ప్రవేశించలేదు. కేవలం 20,22 సంవత్సరాల్లో ఎంత మార్పు!

ప్రస్తుతం కూపర్ వయసు 76 సంవత్సరాలు.

ఏప్రిల్ 3, 2003. కూపర్ చిన్న ప్రహసన ప్రదర్శన చేశాడు. తిరిగి రోడ్డు ప్రక్కన నిలబడ్డాడు. 30 సంవత్సరాల నాటి ఇటుక సైజు, కె.జి బరువు సెల్‌ఫోన్‌తోనే సంభాషణ ప్రారంభించాడు. ఈసారి కూడా బాటసారులు నోళ్ళువెళ్ళ బెట్టి ఆశ్చర్యపోవడం జరిగింది. అయితే ఈసారి కారణం వేరు. ఏమిటా అంత పెద్ద సెల్‌ఫోన్‌తో సంభాషిస్తున్నాడా అని. ఈ రోజుల్లో ఎంతయినా సెల్‌ఫోన్ 150 గ్రాముల బరువుంటుంది లేదా 100 గ్రాములు. ఇది సుమారు పది రెట్లు సైజు కదా! వింతేకదా! అసలు విషయం వారికి వెంటనే తెలియరాలేదు మరి అప్పటికి.

1980లో సెల్‌ఫోన్ ప్రజల అందుబాటులోకి వచ్చినపుడు దాని వెల లక్షా 75 వేలు. కానీ ఈనాడు రెండు వేల రూపాయలకి చవక నమూనా సెల్‌ఫోన్‌లు దొరుకుతున్నాయి. జీఎస్ఎం అని ఒక మొబైల్ వుంది. గ్లోబల్ సర్వీసెస్ మొబైల్. ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందింది. 70 కోట్ల వరకు జనం దానిని వాడుతున్నారు. 200 పైబడి దేశాల్లో కనబడుతోంది.

ఏమయినా భారతదేశం ఎప్పుడూ కాస్త వెనకబడే వుంటుంది. "క్షణకాలం లేటు"లో పేరు పొందింది. మన దేశానికి సంబంధించి ఆగస్ట్ 1995లో కలకత్తాలో ఈ సెల్‌ఫోన్ ఆవిర్భవించింది. ఆ తరువాత సెల్‌ఫోన్ వినియోగంలో చాలా ముందుకు దూసుకొనిపోతోంది. ఎన్నో ఇతర దేశాలని అధిగమించింది. కేవలం రెండు



సంవత్సరాల వెనుక ఒకటిన్నర కోట్ల సెల్‌ఫోన్‌లున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 10 కోట్లు మించి త్వరితగతిని ముందు సాగిపోతోంది. ఒక ఇంట్లోనే రెండు మూడు సెల్‌ఫోన్‌లు మోగుతూ ఉంటాయి. ఫిక్స్‌డ్ ఫోన్‌ల సంఖ్య నాలుగు కోట్లున్నాయి. కానీ అంతగా అవి పెరగడం లేదు.

పోటీ తీవ్రత వల్ల మొబైల్ కంపెనీలు ఇంకా మంచి లాభాల బాటల్లోకి పోలేదు. అంతేకాక దేశవాళి మొబైల్ సెట్‌ల తయారీల ముందుకు సాగడం లేదు. చెన్నైలో మునోత్ పరిశ్రమ కొంత ముందడుగు వేసింది. సెల్‌ఫోన్ రాకతో పట్నాలు పల్లెలు సన్నిహితమయ్యాయి. వాటి మధ్య ఉండే ఫోన్ వాడకం అంతరం తగ్గిపోతోంది. ప్రతి వంద మందిలో పట్నాల్లో పదిమందికి ఫోన్ వుంది. పల్లెల్లో 100కి ఒక్కరే. ఇది రెండు సంవత్సరాల క్రితం నాటి మాట. ప్రస్తుతం వ్యత్యాసం తగ్గటమే కాక 100కి 10-15 మందికి ఫోన్ అందుబాటులో ఉంటోంది.

**- జమ్మి కోనేటిరావు**

"ఏమిటి లతా! అలా చిక్కిపోయావు? వంట్లో బాగుండడం లేదా? చెప్పమ్మా!" లత తల ఆప్యాయంగా నిమురుతూ అంది తల్లి పార్వతమ్మ.

"ఏం లేదమ్మా! నేను బాగానే వున్నానమ్మా!" అంది లత బాధను లోపల అణచుకుంటూ.

"లేదమ్మా! నీలో ఏదో మార్పు కనిపిస్తోంది" అంది పార్వతమ్మ లాలనగా!

"డాక్టరుకు చూపించుకుంటే సరిపోతుంది లేవే!" అన్నాడు సామాను దించుతూ లత తండ్రి పరంధామయ్య.

అందరూ ఇంట్లోకి నడిచారు.

అప్పుడే స్నానం చేసి వస్తున్న మధు వరండాలో కూర్చుని వున్న మామగార్ని చూసి "ఎప్పుడు వచ్చారు మామయ్యగారూ?" అని పలుకరించాడు.

"ఇప్పుడేనోయ్ అల్లుడూ! అయిదు నిముషాలవుతోంది. అమ్మాయిని, నిన్ను చూడాలనిపించింది వచ్చేశాం! నేనూ మీ అత్తగారూ" అన్నాడు పరంధామయ్య.

"ఓ! అత్తగారు కూడా వచ్చారా! సంతోషం!" అన్నాడు మధు.

"ఏమండీ! ఓసారిలా రండి" అని పిలిచింది భర్తను లత కాస్త బెరుగ్గానే.

"ఆఁ! వస్తున్నా..." అంటూ లోపలికెళ్ళాడు.

"అమ్మా, నాన్న వచ్చారు. అమ్మ లోపల వంటగదిలో వుంది. మీక్కావలసిన డబ్బేదో! మీరే మా నాన్నగారిని అడగండి! వారు వెళ్ళేంతవరకు మీరు ఆఫీసు నుంచి త్వరగా యింటికి వస్తూ, మామూలుగానే ప్రవర్తించండి. రాత్రి మీ ప్రవర్తన తెలిస్తే వారు భరించలేరు" అంది భర్తను అర్థింపుగా.

"అలాగే లతా! అత్తయ్యగారూ! ఎప్పుడు వచ్చారు? కులాసాయేనా?" అంటూ వంటగదిలో కెళ్ళి అత్తగారిని పలుకరించాడు ఆప్యాయత వలకబోస్తూ.

టిఫిన్ చేస్తూ "అల్లుడూ! ఏమిటోయ్ విశేషాలు?" అన్నాడు మామగారు.

"ఏమున్నాయండీ మామగారూ! ఇంటికీ ఆఫీసుకూ చాలా దూరమైనందువల్ల బస్సుల్లో వెళ్ళాలంటే ఇబ్బందిగా వుంటోంది. అందుకని బైక్ కొందామనుకుంటున్నాను. నా దగ్గర అయిదు వేలున్నాయి. ఇంకో పదివేలు ఉంటే లోన్‌లో బైక్ తీసుకోవచ్చు. అందుకని రేపు ఆదివారం నేనూ లతా మీ దగ్గరకొచ్చి అప్పుగా అడగాలనుకుంటున్నాం. ఇంతలో మీరే వచ్చారు. కదూ లతా!" అన్నాడు మధు వినమ్రంగా.

అవునని కళ్ళతో సైగ చేసింది లత.

"అలాగే అల్లుడూ! దానిదేముందిలే! ఇంటికెళ్ళాక పంపిస్తానులే, బైక్ కొందువుగాని!" అన్నాడు పరంధామయ్య.

"అమ్మాయి లతను రేపు తీసుకెళ్ళి నాల్గురోజులుంచుకుని పంపుతా అల్లుడూ!" అంది పార్వతమ్మ.

"అలాగే! తీసుకెళ్ళండి అత్తయ్యా!" అంటూ ఆఫీసుకు బయలుదేరాడు మధు.

* * *

సాయంకాలం ఆఫీసు నుంచి ఎర్లీగా ఇంటికి వచ్చాడు మధు.

భార్య లతతో చాలా ప్రేమగా ప్రవర్తించాడా రాత్రి.

మరునాడు తెల్లవారుఝామునే లేచారు లత, పార్వతమ్మ, పరంధామయ్యగార్లు.

"ఏమండీ! కాఫీ..." అంటూ భర్తను లేపింది అప్పుడే స్నానం చేసి వచ్చిన లత.

"కాఫీ సంగతి తర్వాత చూద్దాం!" అంటూ దగ్గరకు లాక్కొన్నాడు లతను మధు.

"అమ్మా,నాన్నలు చూస్తారు వదలండీ. త్వరగా స్నానం వగైరాలు కానిచ్చి రెడీ అవ్వండి. మా

*(మిగతా 9వ పేజీలో చూడండి)*

ప్రయాణానికి టైం అవుతోంది" అంది లత గోముగా.

"మళ్ళీ ఎన్నాళ్ళకో దేవిగారి దర్శనం" లత బుగ్గపై ఓ చిరు ముద్దిచ్చి లేచాడు మధు.

అందరి టిఫిన్లు పూర్తయినాయి.

ప్రయాణ సన్నాహాల్లో పడ్డారు అందరూ!

"వెళ్ళొస్తామోయ్! అల్లుడూ! ఇంటికెళ్ళగానే నీవడిగిన డబ్బు పంపిస్తానులే! బస్సుకు టైం అవుతోంది" అన్నాడు పరంధామయ్య.

"వెళ్ళొస్తానండీ!" అంటూ భర్తకు నమస్కరించి లత వినమ్రంగా.

"జాగ్రత్త బాబూ!" అంది పార్వతమ్మ.

ఆటో కదిలింది బస్టాండు వైపు.

* * *

నాల్గు రోజులు గడిచాయి.

ఉదయం ఆఫీసుకెళ్ళగానే రిజిస్టరు కవరు అందించాడు పోస్ట్‌మెన్ మధుకు.

సంతకం చేసి కవరు అందుకున్నాడు.

ఆత్రుతగా కవరు విప్పాడు మధు.

అందులో డ్రాఫ్ట్, ఉత్తరం ఉన్నాయి.

"ప్రియమైన శ్రీవారికి...

క్షేమం! మీరు కోరినట్లుగా బైక్ కొనడానికి నాన్నగారు ఇచ్చిన పదివేల రూపాయల డ్రాఫ్ట్ మీకు పంపుతున్నాను. మీరూ క్షేమంగా, సుఖంగా ఉండాలనీ, సౌఖ్యంగా జీవించాలనేదే నా ఆకాంక్ష. బైక్ కొని త్వరలో ఇక్కడికి రావలసినది. మీ ఆరోగ్యం జాగ్రత్త!

మీ రాక కోసం వేయికళ్ళతో ఎదురు చూస్తూ

మీ

లత"

వెంటనే డ్రాఫ్టు మార్చుకుని, ఆఫీసుకు సెలవుపెట్టి, విలాసాల్లో మునిగి తేలాడు మధు.

* * *

వారం రోజులు గడిచాయి.

వారపత్రిక చదువుతున్న లత 'పోస్ట్' అన్న

## తెగిన తీగలు కథ

(7వ పేజీ తరువాయి)

పిలుపుతో తలెత్తి చూసి, పోస్ట్‌మెన్ అందించిన కవరు అందుకుంది.

ఉత్సాహంతో కవరు విప్పింది.

"డియర్ లతా!

నాకిపుడు ప్రమోషన్ వచ్చే అవకాశం వచ్చింది. అందుకోసం నా పైఆఫీసరు గార్కి ఓ అయిదు వేల రూపాయల కానుకగా ఇచ్చుకోవాలి. ఇచ్చిన వెంటనే ప్రమోషన్ ఇస్తారు. కనుక నా అభివృద్ధిని కాంక్షించే నీవు ఎలాగైనా మీ నాన్ననడిగి డబ్బు పంపించు. ఆఫీసు పని వత్తిడి వల్ల రాలేక నీకీ లేఖ రాస్తున్నాను.

తప్పక డబ్బు పంపే ఏర్పాట్లు వెంటనే చేస్తావు గదూ!

నీ మధు"

ఉత్తరం చదివిన లత ఉత్సాహమంతా చప్పబడిపోయింది.

డబ్బు గురించి లేఖలో రాశారే గానీ, తన గురించి ఒక్క మాట కూడా రాయలేదందులో.

మధుర ఊహలతో తేలిపోయిన లత, విచారంతో కృంగిపోయింది.

తల్లిదండ్రులను ఒప్పించి భర్త దగ్గరకెళ్ళడానికి సిద్ధపడింది లత.

మరుసటి దినం ఉదయం తల్లిని తోడు తీసుకుని బయల్దేరింది.

* * *

అప్పుడే ఆఫీసుకెళ్ళబోతున్న మధు, అనుకోని లత రాకతో ఆశ్చర్యపోయాడు.

"అత్తయ్యా! ఇదేనా రావడం! లతా! కులాసానా?" అంటూ పలుకరించాడు వారిని.

"అవును నాయనా! నువ్విక్కడ ఇబ్బంది పడుతున్నావని, ఇంకో నాలుగు రోజులు ఉండమన్నా ఉండకుండా వెంటనే నీ దగ్గరకు బయలుదేరింది లత. నీ ప్రమోషన్ కొరకు డబ్బు పంపమని అమ్మాయికి ఉత్తరం రాశావటకదా! వ్యవసాయ పనుల వత్తిడి వల్ల డబ్బుకు కాస్త యిబ్బందిగా వుంది నాయనా! ఈసారికి నీవు ఎలాగో సర్దుబాటు చేసుకుంటే తర్వాత చూద్దాం అని చెప్పమన్నారు మీ మామగారు" అంది పార్వతమ్మ.

మధు ముఖంలో రంగులు మారాయి. పైకి పొంగుకొస్తున్న కోపాన్ని అతికష్టం మీద ఆపుకుంటూ "అదృష్టం బాగా లేకపోతే ఒక్కోసారి ఇలాగే జరుగుతుంటుంది అత్తయ్యగారూ! ఏం చేద్దాం! మీరేం బాధపడకండి! నాకు ప్రమోషన్ వచ్చే యోగం లేదనుకొంటాను. ఆఫీసుకు టైం అయింది. వస్తాను!" అంటూ వడివడిగా వెళ్ళిపోయాడు మధు.

"నేను మధ్యాహ్నం బస్సుకు వెళ్తాను బాబూ! వ్యవసాయ పనులు చక్కబెట్టాలి" అంటున్న అత్తగారి మాటలు దూరంగా వినపడ్డాయి మధుకు.

* * *

ఆరోజు...

అర్ధరాత్రి...

కాలింగ్‌బెల్ నొక్కాడు మధు.

"మీ కోసమే ఎదురు చూస్తున్నాను. రండి. భోం చేద్దాం" అంది లత నిద్రకళ్ళతో తలుపుతీస్తూ.

"ఏం వినయవిధేయతలు నటిస్తున్నావే? డబ్బు పంపించమని ఉత్తరం రాస్తే దొరకలేదని వుత్త చేతుల్తో వస్తావా? ఏం ముఖం పెట్టుకొని వచ్చావే? రేపు నీవెళ్ళి మీనాన్న నడిగి డబ్బులు పట్రా! లేకపోతే నిన్ను మెడపెట్టి బైటకు గెంటేస్తాను జాగ్రత్త!" తూలుతూ అంటూ లోపలికొస్తూ విసురుగా త్రోశాడామెను.

ఆ తోపుకు ఆమె నుదురు బలంగా గోడను తాకి, రక్తం చిమ్మింది.

"అమ్మా" అని తల పట్టుకుని తన దుర్భరమైన పరిస్థితికి అశక్తతకు ఆలోచిస్తూ వుండిపోయింది లత, తన దురదృష్టానికి కుమిలిపోతూ.

### అహింస

ఇద్దరు అహింసామూర్తులు (ఆధునిక) కలిసారు.

**మొదటి వ్యక్తి :** అహింసను పాటించమని మహాత్ముడు చెప్పినది నాకు బాగా నచ్చింది. అందుకే నేను చేపలు పట్టడం మానేసి, మార్కెట్ లోనే కొంటున్నాను.

**రెండో వ్యక్తి :** నేనయితే అసలు మార్కెట్ నుండి తేవడం కూడా మానేసి, నేరుగా హోటల్‌కి పోయి తింటున్నా!...


### జాగ్రత్తలు

ప్రముఖ నటుడు, హీరోగా రాణిస్తున్న తన కొడుకుతో...

**తండ్రి :** రాత్రి నీవు ఎక్కడికి వెళ్ళావ్?

**కొడుకు :** మన కొత్త ఓపెన్ ఆస్ట్రాలో నా బాయ్ ఫ్రెండ్స్‌తో సరదాగా తిరిగి వచ్చా!

**తండ్రి :** సరే! తిరిగితే తిరిగారు కానీ, ఇక ముందెప్పుడూ కారులో పగిలిన గాజులు, బ్రాలు వదలకండి...




### ఆడదంటే

**కొడుకు :** శరీర ఆకృతి అంటే ఏమిటి?

**తండ్రి :** మనందరికీ ఉండేదే! అయితే ఆడవారికి చాలా అందంగా ఉంటుంది అది!

### వివరణ

**విలేఖరి :** (నటునితో) బాల్‌రూమ్ డాన్స్ గురించి మీరేమంటారు?

**నటుడు :** వెర్టికల్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ హారిజాంటల్ డిజైర్!!

### భ్రాంతి జగతి

ఒకసారి ఎం.ఎస్.నారాయణ, బ్రహ్మానందం మందు ఎక్కువ సేవించి, రైలు పట్టాలపై నడువసాగారు రాత్రిపూట!

**ఎం.ఎస్. :** అబ్బ మనం ఎంత పెద్ద నిచ్చెన మీద ఎక్కుతున్నామో చూసావా! ఎంతకీ అంతు లేదు!

**బ్రహ్మానందం :** లేదు లేదు! చాలా పైకి వచ్చేసాం! అదుగో అప్పుడే సూర్యుడు కనిపిస్తున్నాడు. (ఎదురుగా వచ్చే రైలు ఇంజన్ దీపం చూసి) అంటే తెల్లారిపోతోందన్నమాట.

(సరదాకి మాత్రమే)

**- గాయత్రి**